సారా విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి- చింతపల్లి:మండలంలో పిసిరి మామిడిలో నాటు సారా తాగి చనిపోయారనే సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ సిఐ వై.రాజు గ్రామంలో పర్యటించారు. పెద్దలు, మహిళలను ఘటనపై అడిగి తెలుసుకున్నారు. మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సిఐ సూచించారు. నాటు సారా, మత్తు పానీయాలు అమ్మితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ రాజు

విడివికె ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం

33 టన్నుల చెర్రీ కాఫీ విక్రయం-కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - పాడేరు: విడివికె ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిసిసి కార్యాలయం ఎదురుగా విస్తృత డయారీ విడివికెను సోమవారం ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, డి.ఆర్.డి.ఎ పి.డి. వి.మురళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వన్ ధన్ వికాస కేంద్రాలతో గిరిజన మహిళలకు జీవనోపాధి మెరుగు పడుతుందని, విడివికె ఏర్పాటుతో 20 గిరిజన కుటుంబాలకు ఉపాధి మెరుగుపడుతుందన్నారు. విడివికెలకు అడ్డాకుల సేకరణ, చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. వన్ ధన వికాస కేంద్రాలను సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాడేరు వి.డి. వి.కె. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

33 టన్నుల చెర్రీ కాఫీ విక్రయం

ప్రజాశక్తి-పాడేరు:చింతపల్లి లో పల్పింగ్ యూనిట్, మాక్స్ సంస్థ సేకరించిన 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ తో కలిసి వేలం ద్వారా విక్రయించారు. ముందుగా ప్రకటించిన మేరకు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 150 మెట్రిక్ టన్నుల పార్చిమెంట్ కాఫీ నిల్వలకు, 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలకు సోమవారం వేలం నిర్వహించారు. 33 మెట్రిక్ టన్నుల చెర్రి కాఫీ నిల్వలను పాడేరు పట్టణానికి చెందిన మోదమాంబ ట్రేడర్స్ సయ్యపు రెడ్డి శ్రీనివాస్ కిలో చెర్రీని రూ.140లకు కొనుగోలు చేయడానికి వేలంలో ముందుకు రావడంతో ఆయనకు విక్రయించడానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. పార్చిమెంట్ కాఫీ కిలో, రూ.200లు వరకు వేలంలో ధర పలికింది. రూ.305లకు తక్కువకు విక్రయించేది లేదని పార్చిమెంట్ కాఫీ విక్రయాలను నిలుపుదల చేసారు. కాఫీని విక్రయించగా వచ్చిన లాభాలను కాఫీ రైతులకు బోనస్ గా చెల్లించవలసి ఉందని మంచి ధర వచ్చే వరకు వేసి ఉంటామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్, కాఫీ బోర్డు డి.డి. రమేష్, ఎకో పల్పింగ్ యూనిట్ అకౌంటెంట్ సత్యనారాయణ, బెంగుళూరుకు చెందిన పలువురు ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

విడివికె కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

గ్రామంలో పర్యటిస్తున్న వైసిపి సమన్వయకర్త మత్స్యలింగం

ఎన్నికల్లో గెలుపే ధ్యేయం: వైసిపి

ప్రజాశక్తి-అనంతగిరి రూరల్:అరకు నియోజక వర్గంలో రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని వైసిపి అరకు నియోజకవర్గ సమన్వయకర్త వేగం మత్యలింగం పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కోనపురం, కరయిగూడలో పర్యటించారు. పేదలకు జగనన్న ఇస్తున్న పథకాలు కొనసాంచాలంటే మళ్ళీ వైసిపిని గెలిపించాలని కోరారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఉన్నప్పుడు గిరిజనులను మోసం చేసారని, జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాల గిరిజనులకు పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ జడ్పిటిసి దూరు గంగన్నదొర, ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసిపి మండల అధ్యక్షులు స్వామి నాయుడు పాల్గొన్నారు.

భూ హక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి -అరకులోయ రూరల్:మండలంలోని మాదల పంచాయతీ మజ్జివలస గ్రామాల్లో సోమవారం శాశ్వత భూ హక్కు పట్టాలను సర్పంచ్ వి.శ్రీనివాసరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వి.శ్రీనివాసురావు మాట్లాడుతూ, మాదల పంచాయతీ ముల్యాగళ్ళు రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 171 పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మజ్జి వలస గ్రామంలో 53 శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేశామని తెలిపారు. ఏళ్ళ తరబడి పట్టాలు లేక ఇబ్బంది పడుతుండటంతో రీ సర్వేతో హక్కు పత్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.భూ హక్కు పత్రాలతో ప్రభుత్వ బ్యాంకులో రుణాలు పొందవచ్చు అన్నారు. రైతు భరోసా తమ బ్యాంక్ అకౌంట్లో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ మత్యరాజు, విఆర్ఓ కృపాకర్‌రావు, సర్వేయర్ వినీత్ పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

దుంబ్రిగుడలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యాన ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి .మహేశ్వరరావు మాట్లాడుతూ, గత ఎలక్షన్‌లో వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి జిపిఎస్ తీసుకొచ్చి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బాలకృష్ణ మాట్లాడుతూ, చిన్న రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదాన్ని బలంగా తీసుకువెళ్తామని చెప్పారు.ఈనెల 6 నుంచి పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. ప్రధాన పార్టీ నాయకులకు సిపిఎస్ రద్దు అంశం చేరేలా ఉద్యమాన్ని బలంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మండల అధ్యక్షుడు కే.రాజారావు, కోశాధికారి ఎం.మోహన్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శులు మేఘనాథ్, రాము, సుధాకర్, నాని బాబు, సీతారాం, రామారావు, రాంబాబు, ఉపాధ్యాయులు మహేశ్వరి, వసంత కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతగిరి:మండలంలో కొత్తవలస బాలుర పాఠశాలలో సోమవారం యుటిఎఫ్ నేతలు ఓటు ఫర్ ఓపిఎస్ పోస్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు వివి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పుడిగి దేముడు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం యుటిఎఫ్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా సహా అధ్యక్షులు శెట్టి రాంబాబు, హెచ్ఎం కె,అప్పలస్వామి, పి.సోమర మత్యలింగం, ధర్మ, రఘు, నారాయణ,మల్లికార్జున, ఈశ్వరరావు, విజయ్, ఈశ్వరమ్మ, శ్యామల, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిసిసి సబ్బుల పరిశ్రమను తెరిపించాలని

కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:మండల కేంద్రంలో ఉన్న జిసిసి సబ్బుల పరిశ్రమను తెరిపించాలని, సిఐటియు ఆధ్వర్యాన సోమవారం పరిశ్రమ ముందు కార్మికులు ఆందోళన నిర్వహించారు. జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి పాంగి సింహాద్రి మాట్లాడుతూ, సబ్బుల పరిశ్రమ మూతపడటంతో పరిశ్రమలో పని చేస్తున్న 24 మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తక్షణమే తెరిపించి గిరిజన కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హాస్టళ్లలో విద్యార్థులకు జిసిసి సబ్బుల సరఫరా నిలిపి వేసిందని, దీంతో ఉత్పత్తి చేసిన సబ్బులు నిలవ ఉండిపోయాయన్నారు. 15 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులు రోడ్డున పడవసిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న తరహా పరిశ్రమలు మూతబడితే ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఉన్న పరిశ్రమను మూత పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే పరిశ్రమను తెరిపించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు దాసుబాబు, కామందు, పద్మ, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సోప్ తయారీ కార్మికులు

మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలపై ధర్నాలు



చింతూరు ఐటిడిఎ ఎపిఒకు వినతిపత్రం ఇస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

ప్రజాశక్తి-చింతూరు
మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎపిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ మిడ్డేమీల్స్ పథకం లక్ష్యాలకు విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకాన్ని నీరుగారిస్తున్నాయని విమర్శించారు. 23 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికులతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వెట్టిచాకిరి చేయిస్తున్నాయన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రూ.10వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు రూ.20 ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని, ప్రథమ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు భద్రమ్మ, లక్ష్మి, జ్యోతి, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేశారు. దీనికి ముందు రంపచోడవరం సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ధర్నాలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శాంతిరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు సమయానికి వేతనాలు, బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదం గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని, మట్టి ఖర్చులు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాలని, రెండు నెలలకు ఒకసారి వర్కర్లతో ఎంఈఓలు సమావేశం పెట్టాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి, సిరిమల్లిరెడ్డి. సంఘం నాయకులు ఎమ్.బాపనమ్మ, రాధమ్మ, అమ్మాజీ, తుర్రం, కుమారి, సొల్లామ్, పద్మ, కళింకోట, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

మండల సమస్యలపై

కలెక్టర్‌కు సిపిఎం ప్రజాప్రతినిధుల వినతి

ప్రజాశక్తి-కూనవరం
మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ప్రజాప్రతినిధులు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రం పాడేరులోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్‌ను సిపిఎం ప్రజాప్రతినిధులు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలు సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, మంచినీరు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, తాగునీటి పథకాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని, కూటూరు , పెద్దార్కూర్, రేగులపాడు, లింగాపురం, అభిచర్ల, చుచిరేవుల గూడెం, పంచాయతీలకు సిమెంట్ రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి సదుపాయం కల్పించాలని, లిఫ్ట్ ఇర్గేషన్‌కు కొత్త మోటార్లు మంజూరు చేయాలని, సాగునీటి చెరువులు మరమ్మతులు చేయాలని, అదనపు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలు మెరుగుపర్చాలని, పాడేరు నుండి భద్రాచలం వరకు బస్‌లు పెంచాలని, గ్రామాల్లో తారురోడ్లు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ పాయం సీతారామయ్య, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంపిటిసి సభ్యులు కారం జయసుధ, సర్పంచులు సోడే శంకర్, ఎం.నాగమణి, బొగ్గా వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం ప్రజాప్రతినిధులు

అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-చింతూరు
రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రతపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో చింతూరు ఎఎస్పి రాహుల్ మీనా, డియంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, సీఐ జగేంద్ర, చింతూరు, రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఆనందరావు, రాజేష్ మాట్లాడారు. విద్యార్థులకు వివిధ రోడ్డు సైన్ బోర్డ్స్ గురించి క్షుణ్ణంగా వివరించారు. రోడ్డు నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమదాలకు గురి కాకుండా వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని, మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. లెర్నర్ లైసెన్స్ రాత పరీక్ష గురించి డ్రైవింగ్ టెస్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జగదీష్, శ్వేత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-రంపచోడవరం : స్పందన కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే ఆదేశించారు. స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 53 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్ శాస్త్రి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అబుసలాం, ఏడియంహెచ్ఓ జి.ప్రకాశం, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వెలుగు ఎపిడి ఎ.శ్రీనివాసరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, డిఎల్‌పిఓ రాఘవన్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, సుబ్బయ్య, ఎండి యూసఫ్, ఏడిఏలు సిహెచ్‌కెవి.చౌదరి, సావిత్రి, డాక్టర్ ఇందిర, సిడిపిఓ సంధ్యారాణి, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఏపీవో రబ్బర్, ఎ.దుర్గేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాజేంద్ర బాబు, మల్లికార్జునరావు, రామచంద్రమూర్తి, యస్.శివ, లీగల్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ స్వామి, ఏఈ పి.వెంకటరమణ, న్యాయవాది యన్‌వివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

పివిటిజి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం

ప్రజాశక్తి-రంపచోడవరం
రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల్లో కొండరెడ్డిలు నివసించే పివీటీజీ గ్రామాలకు ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా 14.96 కోట్ల రూపాయలతో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే తెలిపారు. రంపచోడవరం మండలంలోని 45 గ్రామాల్లో 45 కుటుంబాలకు, అడ్డతీగలలోని 40 గ్రామాల్లో 253 కుటుంబాలకు, దేవీపట్నంలోని 14 గ్రామాల్లో 48 కుటుంబాలకు, గంగవరంలోని 12 గ్రామాల్లో 57 కుటుంబాలకు, మారేడుమిల్లిలోని 67 గ్రామాల్లో 894 కుటుంబాలకు, రాజవొమ్మంగిలోని 47 గ్రామాల్లో 253 కుటుంబాలకు, వై.రామవరం మండలంలోని 87 గ్రామాల్లో 1269 కుటుంబాలకు కరెంటు సౌకర్యంతో పాటు కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం ఏడు మండలాలలోని 314 గ్రామాలకు 3229 కుటుంబాలకు 144 కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లతో 189 కిలోమీటర్లలో 3800 కరెంటు స్తంభాలు ఫిబ్రవరి చివరినాటికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు 930 కుటుంబాలకు కరెంట్ సౌకర్యంతో పాటు కరెంటు మీటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పైపనులన్నీ రంపచోడవరం ఏపీఈపిడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.డి యూసఫ్ పర్యవేక్షణ జరుగుతున్నాయి.

విద్యుత్ స్తంభాలు వేస్తున్న దృశ్యం

ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో ప్రజలు తాత్కాదచీశీఅవగలిక గృహ నిర్మాణాలు చేసుకుంటే ఏపీ జెన్కో అధికారులు వారిని అనేక ఇబ్బందులకు గురి చేయడం సరికాదని టిడిపి అరకు పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి నక్క హరిహర తిరుమలరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీలేరు జల విద్యుత్ కేంద్ర సమీపంలో పార్వతీ నగర్ వద్ద నూతనంగా నిర్మించబోయే పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ప్రజలకు ఎటువంటి సమస్యలు రావని, పైగా సకల సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కాని ప్రాజెక్టు నిర్మాణం కాకముందే ప్రజలను భయాందోళన గురి చేస్తుంటే నూతనంగా తలపెట్టబోవు పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు ప్రజలు ఎలా సహకరిస్తారని ప్రశ్నించారు. సీలేరులో జెన్కో క్వార్టర్స్‌లో అద్దె విధానంలో ఉంటున్న ఇల్లు శిథిలావస్థలో ఉండడం వలన పునర్నిర్మానం చేసుకుంటే ఏపీ జెన్కో అధికారులు భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ జెన్కో అధికారుల వైఖరి మారకుంటే న్యాయపోరాటం చేస్తామన్నారు.

రోడ్డును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

నిర్మాణ పనులు పూర్తి చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: మండలంలోని బొండం పంచాయతీ జయంతివలస నుండి కొత్తవలస వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రోడ్డును సిపిఎం నాయకులు జి.బుజ్జిబాబు, టి.జోషీ, సత్యారావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, .రోడ్డుకు సంబంధించి మెటీరియల్ వేసి నాలుగు నెలలు కావస్తున్నా పనులు పూర్తి చేయకుండా గుత్తేదారుడు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశారన్నారు. దీంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.2019లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.80లక్షలతో బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని, దీనికి గ్రావెల్ పనులు కొంత వరకు చేసి మధ్యలోనే ఆపేశారని తెలిపారు.గ్రావెల్ వేయడానికి మెటీరియల్ వేసి నాలుగు నెలలు కావస్తున్నా పనులు పూర్తి చేయలేదన్నారు. డిసెంబర్లో వచ్చిన తుపాన్ దాటికి రోడ్డులో వేసిన గ్రావెల్ కొన్ని చోట్ల పూర్తిగా వర్షానికి కొట్టుకొని పోయిందన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పండించే దినుసులు మార్కెట్కు తీసుకొని వెళ్లి అమ్ముకోవడానికి, వారపు సంతకు వెళ్లాలన్నా రోడ్డు సదుపాయం లేనందున తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.రోడ్డు సమస్య పై గతంలో పాడేరు స్పందనలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించ లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసి గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రామన్న, జి.వెంకట్, టి.కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాంతకుమారి

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ

- పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి శాంతకుమారి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ పాలిపెంట శాంతకుమారి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనం వద్ద సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ లౌకిక పార్టీ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండానూ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు.అరకు పాఠశాలల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిహెచ్ సాయి బాబా, సోమేశ్వరరావు, పి.చిన్నస్వామి, జగన్నాథం, మిథిల, జగన్నాథం పాల్గొన్నారు.

పట్టించుకునే నాథుడేడీ?

-మూడేళ్లుగా మూలకు చేరిన 108 అంబులెన్స్
-శిథిలావస్థకు చేరినా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: అనారోగ్యాలకు గురైన వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ మండల కేంద్రంలో నిరుపయోగంగా మూలన పడి ఉంది.మూలనపడి పూర్తిగా శిథిలావస్థకు చేరుతుంది. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన వాహనాలను సకాలంలో మరమ్మతు చేయకపోవడంతో పూర్తిగా వృథా అవుతున్నట్లు స్థానికులు అంటున్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో సరైన 108 అంబులెన్స్ లేక గిరిజనులకు సకాలంలో వైద్య సేవలు అందని పరిస్థితి ఉంది. ఇటువంటి సమయంలో మరమ్మతు గురైన అంబులెన్స్ను మరమ్మత్తు చేసి వినియోగంలో తీసుకురాకుండా వదిలేయడం విచారకరమని మండల గిరిజనులు అంటున్నారు. సుమారు గత మూడేళ్ల క్రితం నుంచి అంబులెన్స్ మూలన పడి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ కార్యాలయం ఎదురుగానే నిరుపయోగంగా వదిలేసి అంబులెన్స్ దుస్థితి ఇది. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతులకు గురై మూలన చేరిన 108 వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి గిరిజనులకు ఉపయోగపడే విధంగా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

మూలకు చేరిన అంబులెన్స్

తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

అరకులోయ తహశీల్దార్ సోమేశ్వరరావు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు మండలాలకు బదిలీపై వచ్చిన తహశీల్దార్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

అరకులోయరూరల్: మండల తహశీల్దారుగా పి.సోమేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ పార్వతీపురం మన్యం జిల్లాలో బదిలీ కావడంతో శ్రీకాకుళం జిల్లా పాలకొండ నుంచి సోమేశ్వరరావు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ముంచింగిపుట్టు: మండల తహసీల్దార్గా అబ్దుల్ రఫీ జాన్ బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా బాడంగి మండలం నుంచి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. నూతన తహశీల్దార్కు రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అనంతగిరి: మండల తహశీల్దార్గా సూర నర్సింగారావుమూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రాజారావు బదిలీ కావడంతో మన్యం జిల్లా సీతంపేట మండలం నుంచి బదిలీపై వచ్చారు.

రంపచోడవరం : రంపచోడవరం మండల తహశీల్దారుగా ఎ.కృష్ణజ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండల తహశీల్దారుగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆమెకు డిప్యూటీ తహశీల్దారు బి.రాజు, ఆర్ ఐ యం.విగ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు యస్.చెల్లాయమ్మ, డి.ఇందిరా బాయ్, సాయి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

రంపచోడవరం తహశీల్దార్ కృష్ణజ్యోతి

అడ్డతీగల : అడ్డతీగల మండల తహశీల్దారుగా పి.నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొయ్యలగూడెం మండల తహశీల్దారుగా పని చేసిన ఈమె బదిలీపై అడ్డతీగల మండల తహశీల్దారుగా వచ్చారు. ఆమెకు డిప్యూటీ తహశీల్దారు తేజస్విని, సీనియర్ అసిస్టెంట్ మోహన్, జూనియర్ అసిస్టెంట్ భాను ప్రకాష్, వీఆర్వోలు బాలయ్య, వెంకయ్యమ్మ, సూరమ్మ, రమణ, చిన్నబ్బాయి రెడ్డి, ప్రసాదు, చెల్లం దాస, శివాజీ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు.

అడ్డతీగల తహశీల్దార్ నాగమణి

మారేడుమిల్లి : మారేడుమిల్లి మండల తహశీల్దార్గా ఎవి రమణారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా ఒంగుటూరు మండల తహశీల్దారు పని చేసిన రమణరావు బదిలీపై మారేడుమిల్లు వచ్చారు. ఆయనకు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి ఆహ్వానం పలికారు.

మారేడుమిల్లి తహశీల్దార్ రమణారావు

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల తాహశీల్దార్గా డివి సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, ఏలూరు జిల్లా కామవరపుకోట నుండి సత్యనారాయణ బదిలీపై ఇక్కడికి రాగా, ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తహశీల్దారు సుబ్రహ్మణ్య ఆచారి రాజమహేంద్రవరంకు బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దారు సత్యనారాయణను డిప్యూటీ తాహశీల్దార్ అల్లి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాజవొమ్మంగి తహశీల్దార్ సత్యనారాయణ

విఆర్.పురం : విఆర్ పురం మండల తహశీల్దారుగా సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను తెలుగుదేశం పార్టీ మండల నాయుకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, ఎంపిటీసీ వాళ్ల వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు ఆచంట శ్రీనివాస్, బురక కన్నారావు, పెందుర్తి సుదర్శన్రావు, బీరక సూర్య ప్రకాష్ రావు, ముత్యాల సిద్దు, గొంది చంద్రయ్య, ముత్యాల చంద్రశేఖర్ , పాయం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు బైక్లు ఢీకొని ఒకరు మృతి

- ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - ఆరిలోవ : గీతం యూనివర్సిటీ నుంచి ఎండాడ వైపు వచ్చే రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్లు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ సిఐ ప్రసాదరావు కథనం ప్రకారం... డాబాగార్డెన్కు చెందిన మడాల శ్యామసుందర్ (21), హర్షవర్ధన్రెడ్డి(21) గీతం కాలేజీలో బిటెక్ (సిఎస్ఇ) మూడో ఏడాది చదువుతున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరూ బైక్పై గీతం కాలేజీ నుంచి ఎండాడ వైపు రోడ్డులో వస్తున్నారు. అదే రహదారిలో మరో బైక్పై ఎదురుగా చింతల నాగ ప్రణవ్ రెడ్డి (24) వస్తున్నారు. ఎదురెదురుగా వస్తున్న ఈ రెండు బైక్లు బలంగా ఢీకొన్నాయి. దీనితో నాగప్రణవ్రెడ్డి కాలు విరిగి పోయి, తలకు బలంగా గాయాలై మృతి చెందాడు. రాజమండ్రికి చెందిన నాగ ప్రణవ్ రెడ్డి గీతం హాస్టల్లో ఉంటూ గీతం యూనివర్సిటీలో ఎంబిఎ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మరో బైక్పై వస్తున్న శ్యామసుందర్, హర్షవర్ధన్రెడ్డిలకు బలంగా గాయాలు కావడంతో ఒకరు ఓమ్నీ ఆర్కెలో, మరొకరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. సిఐ ప్రసాదరావు, ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న రాధాకృష్ణ

బస్ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లించండి

ప్రజాశక్తి-పాడేరు : పాడేరు ఘాటిలో ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో తీవ్రంగా గాయాలు పాలైన బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సు పాడేరు ఘాటిలో బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరి కొంతమంది గాయాల పాలు కాక పోవడతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని చెప్పారు.ప్రమాద బాధితులు జిల్లా అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేక పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధితులు పాల్గొన్నారు.

బైండోవర్ కేసు నమోదు

ప్రజాశక్తి- పెదబయలు : మండలంలో ఇంజారి, తులంతల్లాబు గ్రామాలలో శనివారం జరిగిన పండగలో కోడి పందాల్లో జరిగిన ఘర్షణలో ఇద్దరిపై బైండోవర్ కేసు నమోదు చేశామని ఎస్ఐ పులి మనోజ్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ విషయంపై ఎస్ఐ మనోజ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ రంగారావు మాట్లాడుతూ, ఇకపై ఎటువంటి నేరాలకు పాల్పడినా ప్రభుత్వానికి జరిమానా కట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో ఉండాలని సూచించారు.

7న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పాడేరు : ఈ నెల 7న హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అత్యవసర పరిస్థితిలో గిరిజన ప్రజలు, గర్భిణీలు రక్తపు నిలువలు లేక ఇబ్బంది పడుతున్నారని రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హుకుంపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి దాతలు తరలివచ్చి ప్రాణదాతలు కావాలని కోరారు. యువతీ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ

సిపిఎం బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - విఆర్.పురం : మండలంలో సిపిఎం బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని రేఖపల్లి సిపిఎం కార్యాలయంలో పంకు సత్తిబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కార్యకర్తలు, నాయకులు, సభ్యులు అందరూ పని చేసి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సిపిఎం చేసిన పాదయాత్రలు, పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య వంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంటూరు పరిధిలో నేటికీ కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని, 18 సంవత్సరాల నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వలేదని, ఉత్తిత్త సర్వేలు పెట్టి జనాల్ని మోసగిస్తున్నారని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికల్లో గెలుపు దశగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి సర్పంచ్ పూనం సరోజిని నాయకులు కుంజ నాగిరెడ్డి. కారం సుందరయ్య. తోడం. రాజు వడ్లది రమేష్. లక్ష్మణరావు. ఖాదర్. కాంతారావు కాష్ తాతబాబు. సోడి. మల్లయ్య దారయ్య హాజరత్ బంగారు బాబు సిహెచ్. సుబ్బారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జనసేన విశాఖ అర్బన్ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇన్ఛార్జి పసుపులేటి ఉషాకిరణ్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో వచ్చి వంశీకృష్ణకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వంశీకృష్ణ పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి, 35వ వార్డు అధ్యక్షులు లంకా త్రినాధ్, సుంకర నగేష్, తోటకూర మంగ పాల్గొన్నారు.

1040వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : స్టీల్ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారానికి 1040వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరరావు, టి.సాంబశివరావు, తాతబాబు, నర్సింగరావు, శ్రీనివాసరావు, శ్యామ్ సుందరరావు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు, కోశాధికారి జె.నాయుడు, వై.రాజు, నాగార్జున, గణేష్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

11న వేమగిరిలో దళిత సింహ గర్జన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలోని దళితులను చైతన్యవంతులను చేయడానికి ఈ నెల 11న రాజమండ్రిలోని వేమగిరిలో 'దళిత సింహ గర్జన' నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు సంబంధించిన 27 పథకాలను వైసిపి ప్రభుత్వం తీసివేసిందని ఆరోపించారు. అమ్మ ఒడి పథకానికి జగన్ తూట్లు పొడిచి, విచిత్రంగా దళితుల సబ్ప్లాన్ నుంచి అమ్మ ఒడికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. జగన్ విధానాల వల్ల దళిత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్కు ధనదాహం

ఉత్తరాంధ్ర వనరులు వూడ్చేశారు
సొంత ఆస్తులు పెంచుకున్న మంత్రులు బూడి, అమర్
భారతి సిమెంట్ కంపెనీకి లేటరైట్ తరలింపు
అధికారంలోకి వస్తే సుజల స్రవంతి పూర్తి
రా కదలిరా సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, కె.కోటపాడు విలేకరి

ధనదాహంతో జగన్ ఉత్తరాంధ్ర వనరులు వూడ్చేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రశాంతంగా వున్న ఉత్తరాంధ్రలో హింస, కబ్జాలు, అశాంతి పెరిగాయన్నారు. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగుల నియోజకవర్గ పరిధి కె.కోటపాడు మండలం గొండుపాలెంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అధ్యక్షతన సోమవారం జరిగిన 'రా కదలిరా' సభలో చంద్రబాబు మాట్లాడారు. జగన్ పాలనలో తొమ్మిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెరిగాయని, ఆర్టిసి ఛార్జీలు పెంచారని అన్నారు. రుషికొండను అనకొండ చేసి తన ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. బంగారు గనిలాంటి ఉత్తరాంధ్రను దోచుకోవడం తప్ప జగన్కు ప్రేమలేదన్నారు. అధికారంలోకి వస్తే చోడవరం సుగర్ ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని పెంచి, రైతులకు మద్దతు ధర కల్పిస్తామని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. జలజీవన్ మిషన్లో వంద కోట్లు కొట్టేశారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును ఉద్దేశించి విమర్శించారు. నియోజకవర్గాన్ని బూడిద చేశారని వ్యాఖ్యానించారు. మంత్రి అమర్ సొంత ఆస్తులు పెంచుకున్నారు తప్ప పరిశ్రమలేవీ తేలేకపోయారని అన్నారు. విస్సన్నపేటలో 600 ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. నాతవరంలో లేటరైట్ను భారతి సిమెంట్కు పంపించకుండా నియంత్రిస్తామన్నారు.

పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు సిహెచ్.అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ విశాఖపట్నంలో 125 ఎకరాలు జగన్ తాకట్టుపెట్టాడని అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్కు రాజకీయ సమాధికట్టాలన్నారు. ఈ సభలో టిడిపి పొలిట్బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాడుగుల నియోజకవర్గ ఇన్ఛార్జ్ పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కెఎస్ఎన్ఎస్.రాజు, పీలా గోవింద సత్యనారాయణ, గవిరెడ్డి రామానాయుడు, గండి బాబ్జీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, దాడి వీరభద్రరావు, మాడుగుల నియోజకవర్గ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్బాబు, రాష్ట్ర కార్యదర్శి శివదత్తు, రా కదలిరా సభ పరిశీలకులు కరోతి వెంకట నరసింహారావు, టిడిపి నాయకులు చింతకాయల విజయ్, బండారు అప్పలనాయుడు, దాడి రత్నాకర్, జనసేన మాడుగుల నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాయపురెడ్డి కృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, నాయకులు డోకల లక్ష్మి నరసింహమూర్తి, జూరెడ్డి రాము, బండారు నరసింహానాయుడు, కన్నూరు సూర్యనారాయణ, దాడి ఎరుకు నాయుడు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన జెండాలు ఊపుతూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తున్న చంద్రబాబు

టిడిపిలో పలువురి చేరిక

చంద్రబాబు సమక్షంలో పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వేచలం ఎంపిటిసి రెడ్డి శ్రీలక్ష్మి, కలిగట్ల పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొడ్డు జగదీశ్వరరావు, వాకపల్లి ఉపసర్పంచ్ దొగ్గ రమేష్ సహా చిరికి గోవింద్, గొర్లె గోవింద, గొర్రుపాటు సన్యాసినాయుడు చేరిన వారిలో ఉన్నారు. వారి మెడలో టిడిపి కండువా వేసి పార్టీలోకి చంద్రబాబు ఆహ్వానించారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి -సీలేరు : ఏపీ జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్ల్లోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కు సోమవారం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రం అందజేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏపీ జెన్కో కాంట్రాక్ట్ కార్మిక సంఘం సీలేరు కార్యదర్శి విష్ణు కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చలేదని, ఈ నేపథ్యంలో ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్కో, జెన్కో, డిస్కంల సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్సి ప్రకారం వేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ జెన్కో, ట్రాన్స్కో, డిస్కంలలో పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు అన్ స్కిల్డ్ నుండి సెమీ స్కిల్డ్కు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు పీస్ విధానాన్ని రద్దుచేసి డైరెక్ట్ పేమెంట్ అమలు చేయాలన్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన వారిలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కొడా కుమార్, మఠం నాయుడు, బోయని సోమరాజు, సెగ్గి.అప్పారావు, పాంగి చంటిబాబు, పోతురాజు నాయుడు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విజేతగా నిలిచిన సీలేరు జట్టు

విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సీలేరు ఎపి జెన్కో జట్టు విజయం

ప్రజాశక్తి - సీలేరు : విజయవాడలో సోమవారం ప్రారంభమైన ఏపీ జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్ల్లో పని చేస్తున్న విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సీలేరు ఎపి జెన్కో జట్టు తొలి విజయం అందుకుంది. సోమవారం సీలేరు ఏపీ జెన్కో, విజయవాడ ఏపీ ట్రాన్స్కో జట్లు తలపడ్డాయి. ముందు బ్యాటింగ్ చేసిన సీలేరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 16 ఓవర్లకుగాను 188 రన్స్ చేసింది. తరువాత బ్యాటింగ్కు దిగిన విజయవాడ ట్రాన్స్కో జట్టు 16 ఓవర్లలో 90 రన్స్ చేసి అన్ని వికెట్లు కోల్పోవడంతో సీలేరు జట్టు విజయం సాధించింది. ఈ రాష్ట్ర స్థాయికి క్రికెట్ పోటీలలో 32 జట్లు పాల్గొన్నాయని, ఐదు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతాయని సీలేరు జట్టు కెప్టెన్ కింసాలామా తెలిపారు. సీలేరు జట్టులో నడిగట్ల వరప్రసాద్ 26 రన్స్ చేసి మూడు వికెట్లు తీసి అజయంగా నిలవడంతో మాన్ అఫ్ ద మ్యాచ్కి ఎంపికయ్యారు. ఈ క్రీడా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడానికి శతవిధాల ప్రయత్నం చేస్తామని కెప్టెన్ తెలిపారు.

గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- మోతుగూడెం : జిల్లాలోని వైరామవరం మండలం బొడ్డగండి పంచాయితీ పరిధి డొంకరాయిలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఎఫ్42 క్యాంప్ ఆఫీస్లో డిప్యూటీ కమాండెంట్ బి.రత్నమ్మ, సర్పంచ్ సంధ్యారాణి చేతుల మీదుగా 15 మంది నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమాండర్ రత్నమ్మ మాట్లాడుతూ సింధువాడ, మెట్టగూడ, గంగవాడ, మంగంపాడు, డొంకరాయి తదితర ఐదు గ్రామాల గిరిజన మహిళలకు డొంకరాయి సిఆర్పిఎఫ్ క్యాంప్ ఆఫీసులో 45 రోజుల పాటు టైలరింగ్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ జె.నితిన్ సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సివి.గౌడ, డొంకరాయి ఎస్సై శివకుమార్, ఉప సర్పంచ్ కూన, సిఆర్పిఎఫ్ ఎఫ్42 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లంగి పంచాయతీలో ఆధార్ సేవలు

ప్రజాశక్తి -మారేడుమిల్లి : మండలంలోని పుల్లంగి పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజల సౌకర్యార్థం పుల్లంగిలో ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయని సర్పంచ్ వీరవల్లి జార్జి బాబు అన్నారు. ఆధార్ అప్డేట్, కొత్త ఆధార్ కార్డులు, ఆధార్లో జిల్లా మార్పిడిలు, డాక్యుమెంట్ అప్డేట్, ఆధార్ కార్డులో ఉన్న సమస్యలు సవరించడం జరుగుతుందని తెలిపారు. స్థానికంగా ఉన్నవారు ఆధార్ కార్డులను అప్డేట్ సవరించుకోవాలని సర్పంచ్ జార్జి బాబు కోరారు. సోమవారం చెలక వీధి (అందరివలస-2), మంగళవారం గుండ్రాతి గ్రామాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు అన్యాయం చేసిన పాలకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ను పాలించిన పార్టీలు ఉత్తరాంధ్ర జిల్లాలకు తీరని అన్యాయం చేశాయని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ అధ్యక్షులు కర్రి ఆదిబాబు ఆరోపించారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహిళాభ్యున్నతే జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎంవిపి.కాలనీలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.